నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
మంగళవారం | మార్చి 12, 2024 | www.navatelangana.com

దళిత డిప్యూటీ సీఎం పట్ల కుల వివక్ష పై సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

యాదాద్రి గుట్టపై బ్రహోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరపున వెళ్ళిన దళిత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని నేలపై కూర్చోబెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు కుర్చీలపై కూసోని మల్లు భట్టి విక్రమార్క పట్ల కుల వ్యవస్థ పాటించారని కేవీపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు సంయుక్త ప్రకటనలు తెలిపారు. అగ్రకుల దురంకారానికి నిదర్శనం కెవిపిఎస్ అభిప్రాయ పడుతుందని తెలిపారు. ఈ దుర్మార్గమైన ఘటనను ప్రజలు ప్రజాస్వామ్యకవాదులు ఖండించాలన్నారు. యాదాద్రి బ్రహోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ సీఎం అవమానించడం, ప్రోటాకాల్ పాటించకపోవడంపై కేవీపీఎస్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తుందన్నారు. టెంపుల్ సీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక డిప్యూటీ సీఎం స్థాయిలో కుల వివక్షత అంటరానితనం ఇలా ఉంటే సాధారణ దళిత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. నేటి హైటెక్ యుగంలో ఈ కుల వ్యవస్థ సంఘటనలో మాయని మచ్చలని ఆవేదన వ్యక్తం చేశారు. టెంపుల్ సీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

జనంపల్లి దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు అబిమానుల ఆధ్వర్యంలో పూలమాలలతో శాలువాలతో సత్కరించి అనంతరం కేక్ కటింగ్ చేసి శ్రీ జనంపల్లి దుష్యంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో పలు గ్రామాలలో ప్రజలు భూ సమస్యలపై ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.సీపీఐ(ఎం) మండల కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ ధరణి లోపాల వల్ల పట్టా భూములు ప్రభుత్వ భూములుగా నమోదు చేశారని అన్నారు దీనివల్ల రైతులు ఎంతో నష్టపోతున్నారన్నారు. వెంటనే ధరణి లోపాలను సరిచేసి భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రకటించింది కానీ మండలంలో నాయినోని పల్లి తంకర గుండాల గ్రామంలో దళి తుల పేర్లను అన్‌లైన్‌లో చేయకుండా లైన్మెన్లు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదారం గ్రామంలో పట్టా భూమిని దేవాలయ భూమిగా ధరల్లో తప్పుగా నమోదు చేశారని అన్నారు దీనిని సరిచేసి మాదారం రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కిష్ట నాయక్‌కి ఇచ్చారు. కార్యక్రమంలో కేవీపిఎస్ మండల కార్యదర్శి రాములు, గోపాల్ తిరుమలగిరి, రాములు, పెంటన్న రాజు, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

నవ తెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామనికి చెందిన అల్లె రామకృష్ణ(38) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపారు. బీఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి తెలిపిన వెంటనే వెళ్లి రామకృష్ణ అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి, డీలర్ చేన్నారెడ్డి, దండు రంగయ్య, మోటే శ్రీశైలం, రసమల్ల యాదయ్య, అల్వాల శ్రీశైలం, వీర స్వామి, సాయిలు,అల్లె యాదయ్య యువసేన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ఘన విజయం సాధిస్తాం..

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సహకారంతో మహబూబ్ నగర్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రనిధులు వెంటరాగా జీవన్ రెడ్డి తమ నామినేషన్ ను దాఖలు చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ కు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డిలకు జీవన్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గత పదేళ్లలో గౌరవం దక్కిందో లేదో అనే అంశం అందరికీ తెలుసన్నారు. గత మూడు నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వారికి గౌరవం దక్కేలా చేయడంతో పాటు... ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

లెప్రసీ సర్వే ను బహిష్కరిస్తున్నాం : సీఐటీయూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



2024 సంవత్సరం నుండి ప్రభుత్వం చేపడుతున్న అన్ని ప్రభుత్వ లెప్రసీ సర్వేను బహిష్కరిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాదిమంది ఆశ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. ఒకవైపు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమం. ఇంకోవైపున ఆశ వర్కర్ల ఆందోళన కలెక్టరేట్ లో ఉద్రుత పరిస్థితులు మధ్య నిరసన వ్యక్తం చేశారు.తక్షణమే 2014 నుంచి లెప్రసీ సర్వేకు, టీబీ సర్వేకు, ఓఆర్ఎస్, ఎన్నికల విధులకు, ఎగ్జామ్ డ్యూటీలకు నిధులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం లేప్రసి సర్వేను బహిష్కరించినట్లు వారు డిఎంహెచ్వో ఏవో కొమలయ్యకు మరియు లెప్రసీ ఆఫీసర్ జరీనా బేగం కు వేరువేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. ఇందులో సిఐటియు పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్, ఆశా యూనియన్ నాయకులు యాదమ్మ, పద్మ ,సావిత్రి ,అమృత, యాదమ్మ పాల్గొన్నారు

అంగన్వాడి కేంద్రాల్లో వసతులు కల్పించాలి



జడ్చర్ల : అంగన్వాడి కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వసతులు విస్తరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య డిమాండ్ డిమాండ్. అంగన్వాడి కేంద్రాల్లో సిసి కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విస్తరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి.సత్తయ్య డిమాండ్ జడ్చర్ల సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, రాజ్యలక్ష్మి, మహేశ్వరి, కమలా, పద్మ ,విమలమ్మ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జడ్చర్ల : గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్. గ్రామ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పి ఏ రామకృష్ణకి వినతిపత్రం ఇచ్చినాము ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి సత్యయ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వేతనాలు సరైన టైమ్ కు రాకపోగా అప్పటి బకాయిలే ఉన్నవి ఇప్పటికి ఆ వేతనాలు చెల్లించలేదు ఇప్పుడు కూడా వేతనాలు మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు అందడం లేదు అలాగే సభ్యుల కు నూనెలు, పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బాలస్వామి, చెన్నయ్య యాదయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి

- ఉమ్మడి జిల్లాల సీపీఐ(ఎం) కార్యదర్శులు
- జిల్లా వ్యాప్తంగా ఎస్‌బీఐ బ్రాంచీల వద్ద ధర్నాలు
- ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాల్సిందే



వనపర్తిలో..

ఎలక్టోరల్ బాండ్లు దేశంలోనే అతిపెద్ద కుంబకోణం. ఇది బీజేపీ పాలకుల నిర్వాకమని చెప్పవచ్చు.ఇటువంటి విధానాలు రాజ్యాంగ విరుద్ధమని సర్వోన్నత న్యాయస్థానం చెప్పినా కేంద్ర ప్రభుత్వానికి చెవికెక్కడం లేదు. బాండ్ల చిట్టా విప్పితే బీజేపీ అవినీతి బగోతం బయట పడుతుందని సీపీఎం నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా, మండల కేంద్రాల్లో ఎస్‌బీఐతో పాటు అన్ని ప్రభుత్వ బ్యాంకుల ముందు ఎలక్టోరల్ బాండ్లలో జరిగిన అవినీతిని బయట పెట్టాలని కోరుతూ... బారీ ఆందోళన ధర్నాలు జరిగియ్యాయి. ఈ సందర్బంగా ధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లాల కార్యదర్శులు ఏ. రాములు, వర్ధం పర్వతాలు, గద్వాల వెంకటస్వామి, నారాయణపేట,వనపర్తి జిల్లా కేంద్రాలలో నాయకులు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం మమబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తా దగ్గర ఉన్న ఎస్‌బీఐ బ్రాంచ్ దగ్గర జరిగిన ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్, జిల్లా నాయకులు కురుమూర్తి కడియాల మోహన్ రాజ్‌కుమార్ చేశారు.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవ తెలంగాణ- వనపర్తి

ఇప్పటివరకు ప్రజాస్వామ్యంలో వెలుగు చూడని కొత్త రకం పోకడలను బీజేపీ అనుసరిస్తోందని, ఎన్నికల బాండ్లతో రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశాన్ని బట్టబయలు చేసేందుకు ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి ఎన్నికల బాండ్ల వివరాలను ఎస్బిఐ సంస్థ బయట పెట్టకపోవడాన్ని నిరసిస్తూ వనపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ బ్రాంచ్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు ,పుట్టా ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఎం. రాజు, ఆర్.ఎన్. రమేష్, బొబ్బిలి నిక్సన్, సూర్యవంశం రాము, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు నందిమల్ల రాములు ,డి శ్రీను, జి బాలస్వామి, ఏ. రమేష్, గంధం గట్టయ్య మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఎన్నికల బండ్ల వివరాలను తక్షణమే ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ క్లాక్ టవర్ ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు యస్. కురుమూర్తి, బి చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కె మోహన్, జి రాజ్ కుమార్, నాయకులు మాణిక్ రావు, భరత్, సురేష్, ప్రవీణ్, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు :ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గెట్ చేయాలని డిమాండ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ముందు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, జిల్లా నాయ కులు అశోక్,రామయ్య, సత్యనారాయణ శివరాం, రవి ,కార్తీక్ ,చారి పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల :సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇచ్చిన గడువులోపు ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను బహిర్గత పరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకట స్వామి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లాలోని పోస్ట్ ఆఫీస్ ముందున్న బ్యాంకు ముందు ఆందోళన నిర్వహించి నిరసన చేశారు. అనంతరం ఎస్‌బిఐ మేనేజర్‌కి వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ నాయకులు బాలకష్ణ, రఘు, మజ్జిగ ఆంజనేయులు, గజేంద్ర,విష్ణు ఎల్లన్న, రాజు, పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా : ఎలక్ట్రోరల్ బాండ్లు బహిర్గతపరచాలని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంకు ముందు నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్, నాయకులు అంజిలయ్య గౌడ్ ,మండల నాయకులు జోషి, మొగులప్ప,నారాయణ వెంకటప్ప, ఖాసీం,పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్‌లో..



నాగర్‌కర్నూల్‌లో..



గద్వాలలో..



నారాయణపేటజిల్లాలో దామరగిద్దలో..

స్థానిక సంస్థలను నిర్వర్యం చేసిన కేసీఆర్ : మంత్రి జూపల్లి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



బంగారు తెలంగాణలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిక్కి ముఖ్యమంత్రిగా పనిచేసిన కే చంద్రశేఖర రావు స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వర్యం చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మన్నె జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. చిన్నారెడ్డి, మల్లు రవి. ఉమ్మడి జిల్లాలోని శాసనసభ్యులతో కలిసి అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పట్టణాలు మొదలు కొని గ్రామాల వరకు ఎంతో అభివృద్ధి చెందుతాయని అందరూ ఆశించారని తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా హక్కులు అడగకుండా అడ్డుపడి పూర్తిగా నిర్వర్యం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా మారినప్పుడే తెలంగాణతో ఉన్న పేగు బంధం తెగిపోయిందని, ఆనాడు టిఆర్ఎస్ పేరున గెలిచిన నాయకులకు బిఆర్ఎస్ గా మారిన తర్వాత వారు ఆపార్టీలో ఇమడలేక పోతున్నారని, అందుకే వారంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారన్నారు. ఇప్పటికే చాలా మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని, చేసిన పనులకు కూడా బిల్లులు రాక చెల్లింపులు లేక అనేకమంది ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. అందుకే పార్టీలకు అతీతంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా నేడు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డా.చల్లా వంశీచంద్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి గారు, మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవర కద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్ శాంతన్న యాదవ్, నరసింహులు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖులు ఎస్ శాంతన్న యాదవ్ జిల్లా గొర్రెల పెంపకపు సహకార సంఘం చైర్మన్, పి వసంత నరసింహులు యాదవ్ ఎక్స్ జెడ్పిటిసి మహబూబ్ నగర్, శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, కె అనిత పాండురంగారెడ్డి వైస్ ఎంపీపీ మహబూబ్ నగర్, లావణ్య వెంకటేష్ యాదవ్ ఎంపీటీసీ రామ చంద్రాపూర్, జిల్లా బిఆర్ఎస్ నేతలు ఇమ్మడి పురుషోత్తం, ఇమ్మడి పుష్పలత, కౌన్సిలర్లు జంగమ్మ 17వ వార్డు కోట్ల నరసింహులు యాదవ్ 34 వార్డు, పద్మశాంతయ్య యాదవ్ 28వ వార్డు, మరియు 28వ వార్డు 17వ వార్డు 34వ వార్డుల నుంచిటిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి గారు డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి గారు, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేశ్, మారేపల్లి సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సిజెబెనహర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వివరించాలి



మహబూబ్ నగర్ : ఎన్నికల బండ్ల వివరాలను తక్షణమే ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్.బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి ఎ రాములు మాట్లాడుతూ ఎలక్ట్రోలలు బాండ్ల వివరా లను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని సీపీఐ(ఎం) డిమాండ్ చేసిందన్నారు. సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయంలో భాగంగా ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ క్లాక్ టవర్ ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తెలియ జేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలుగి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోలు బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాంచాలని ఎస్బిఐ చూస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఎస్బిఐ ల ఎదుట నిరసన కార్యక్రమం చేశామన్నారు. ఎన్నికల బాండ్లు మోడీ గారి అతిపెద్ద అవినీతి బాగోతం అని అట్టి బాగోతాన్ని బయటపెడితే పరువు పోతుందని ఎస్బిఐ కాపాడడానికి ఎందుకు ప్రయత్నిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు యన్. కురుమూర్తి, బి చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కె మోహన్, జి రాజ్ కుమార్, నాయకులు మాణిక్ రావు, భరత్, సురేష్, ప్రవీణ్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

జడ్చర్ల : ఎస్‌బిఐ బ్యాంక్ చైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలనీ సీపీఐ(ఎం) డిమాండ్ చేశారు. ఎలక్ట్రోల్ బాండ్లను ఎస్ బి ఐ బ్యాంకులు బహిర్గత పరచాలని జడ్చర్ల సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బాదేపల్లి ఎస్‌బిఐ బ్యాంకు ఆవరణలో నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి జగన్ మండల నాయ కులు టి. సత్తయ్య , మండల నాయకులు ఎండి మున్నా, పార్టీ సభ్యులు ఈర్లపల్లి యాదయ్య, సిఐటియు జిల్లా నాయకులు బాగి కృష్ణయ్య పాల్గొన్నారు.



చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- ఐద్వారాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి



నవతెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో నిత్యము మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలను అరికట్టాలని ఐద్వారాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అఖిల భరత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకురాలు అమృతమ్మ అధ్యక్షతన స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరుణజ్యోతి మాట్లాడుతూ 1909 ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా దేశంలో అమెరికా రాజధాని నడిబొడ్డున వేలాది మంది మహిళలకు రాజకీయ హక్కు కావాలని నిరసన ప్రదర్శనలు చేశామన్నారు. ఈ నిరసన కార్యక్రమాలు జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఆస్ట్రియా తదితర దేశాలకు వేగంగా విస్తరించాయన్నారు.1964లో భారతదేశంలో వరకట్న నిషేధం చట్టం తెచ్చిన పాలన యంత్రాంగం, ఈ చట్టాన్ని పట్టించుకోకపోవడం మూలంగా వరకట్న వేధింపుల వలన చావులు దేశంలో కోకోల్లాలు జరుగుతున్నాయన్నారు.మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను అరికట్టాలన్నారు. అన్ని రంగాలలో మహిళా మణులు ముందు కొస్తున్న ఈ తరుణంలో భారతదేశంలో పార్లమెంటు శాసనసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలోలలితమ్మ, జయంతి, దానమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, బాల్‌రామ్ ,జోశి,దస్తప్ప ,పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

గండీడ్ : చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పగిడ్యాల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన బంటు రామాంజనేయులు అదేగ్రామానికి చెందిన అన్నసారం కృష్ణారెడ్డి దగ్గర రెండు సంవత్సరాల నుండి బోర్ బండి పై కూలి పని చేసేవాడని, పది రోజుల క్రితం బోర్ బండి నుండి డీజిల్ దొంగతనం చేశాడని అనుమానంతో పని నుండి తొలగిం చడంతో,కృష్ణారెడ్డి తమ్ముడైనా మన్యపు రెడ్డి ఇద్దరు మానసికంగా హింసించడంతో ఆదివారం పురు గుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని. చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఆస్పత్రికి తరలించారు. సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడని తల్లి వెంకటమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు

బోర్డర్ పోలీసుల కవాతు



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో సోమవారం సాయంత్రం పార్లమెంటు ఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్రం ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ (40 మంది సిబ్బంది) తో కలిసి ఆత్మకూర్ సీ శివకుమార్ , ఎస్ఐ నరేందర్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో జూరాల ఎక్స్ రోడ్ నుంచి గాంధీ చౌరస్తా మీదుగా మూలమల్ల ఎక్స్ రోడ్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆత్మకూర్ : అమరచింత మండలంలో సోమవారం సిద్ధార్థ టెక్నో , ప్లే స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు హెచ్ఎంగా షానివి, ఎంఈఓ గా నిక్సన్ పాల్ ,డీఈఓ గా ప్రణయ్ తమ విధులను నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్ సుమలత మాట్లాడుతూ విద్యార్థులు తమ బాధ్యతలను చక్కగా వేషధారణలతో చక్కగా పాటలు బోధించారని పేర్కొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎం. డీ జబ్బార్
- వనపర్తి జిల్లాలో ఎస్బీఐ బ్రాంచీల వద్ద ధర్నాలు

వనపర్తి : ఇప్పటివరకు ప్రజాస్వామ్యంలో వెలుగు చూడని కొత్త రకం పోకడలను బీజేపీ అనుసరిస్తోందని, ఎన్నికల బాండ్లతో రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశాన్ని బట్టబయలు చేసేందుకు ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి ఎన్నికల బాండ్ల వివరాలను ఎస్బీఐ సంస్థ బయట పెట్టక పోవడాన్ని నిరసిస్తూ వనపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బీఐ బ్రాంచ్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం. డీ జబ్బార్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు వాటిని కొన్న వారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6 వరకు ఎస్బీఐ బ్యాంకు అందించాల్సి ఉందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆ వివరాలను మార్చి 13 లోగా బహిర్గత పరచాలని సుప్రీం కోర్టు తీర్పు తీర్పులో ఆదేశించిందన్నారు. ఎస్బీఐ మోడీ అనుకుల వైఖరిని అనుసరిస్తున్నదని విమర్శించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు ప్రసంగిస్తూ.. ఎన్నికల బాండ్ల విషయంలో బీజేపీ ఎన్నికల ముందు బీజేపీకి దెబ్బ తగులుతుందని వివరాలను జూన్ 16 దాకా వివరించడానికి వీలు కాదని ఎస్బీఐ సుప్రీంకోర్టుకు దరఖాస్తు పెట్టడం సిగ్గుచేటన్నారు. బ్యాంకులో ఉన్న వివరాలను నిష్పక్షపాతంగా వెంటనే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దేశంలోని బడా పెట్టుబడిదారులు ఆదాని, అంబానీ, టాటా, బిర్లా వంటి 166 మంది కార్పొరేట్ సంస్థలు ఎన్నికల బాండ్లు ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో తీసుకొని ఎన్నికలకు వాడుకొని ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇది బయటకు వస్తే బీజేపీ నిజ స్వరూపం బయటపడుతుందని భయపడుతుందని పేర్కొన్నారు. 98 శాతం బీజేపీ అకౌంట్లో పడ్డాయని, రెండు శాతం కాంగ్రెస్, బీఎస్పీ ఇతర రాజకీయ పార్టీలకు చేరాయని, సీపీఐ(ఎం)కు ఒక రూపాయి తీసుకోలేదని ఎన్నికల కమిటీ ప్రకటించిందని గుర్తు చేశారు. ఎస్బీఐ యాజమాన్యం బీజేపీకి మద్దతు పలుకుతుందన్నారు. ఎస్బీఐ పబ్లిక్ బ్యాంకు అని – బీజేపీ బ్యాంకు కాదన్నారు. ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలన్నారు. ఎన్నికల బాండ్లు మోడీ అతిపెద్ద అవినీతి భాగవతంగా మారిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బీఐ చైర్మన్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జూన్ 16 వరకు గడువు లేదన్నారు. రేపటిలోగా ఎస్బీఐ వివరాలు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏం. రాజు, ఆర్ .ఎస్. రమేష్, బొబ్బిలి నిక్సన్, సూర్యవంశం రాము, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు నందిమల్ల రాములు ,డీ . శ్రీను, జి బాలస్వామి, ఏ. రమేష్,గంధం గట్టయ్య మద్దిలేటి పాల్గొన్నారు.



వనపర్తిలో..

చైర్మన్‌ను అరెస్టు చేయాలి..

మదనాపురం : సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బీఐ చైర్మన్‌ని వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. మదనాపురం మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు ఎదుట సోమవారం కేంద్ర కమిటీ పిలుపు మేరకు నిరసన చేపట్టి బ్రాంచ్ మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగేండ్లుగా అమ్మిన బాండ్లను వాటిని కొన్న వారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి ఆరో తేదీలోగా బ్యాంకు అందించాలని, ఈసీ ఆ వివరాలను మార్చి 13 లోగా బహిర్గత పర్చాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎస్బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలన్నారు. ఎస్బీఐ పబ్లిక్ బ్యాంకని, బీజేపీ బ్యాంకు కాదని గుర్తు చేశారు. ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని, ఎన్నికల బాండ్లతో దేశ ప్రధాని మోడీ అతిపెద్ద అవినీతి బాగోతం బయటపడుతుందన్నారు. అవినీతి బీజేపీని ఎన్నికల్లో ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రసాద్, వెంకటేష్, చెన్నయ్య, మాసన్న, సత్తన్న, తెలుగు రవి, సవరయ్య, రాముడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్బీఐ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా..

ఆత్మకూరు : సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు చేయడంలో ఎస్బీఐ విఫలమైందని, ఆత్మకూరు ఎస్బీఐ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలని, ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్బీఐ బ్యాంకు ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపి. జిల్లా నాయకులు వెంకటేష్. అజయ్‌లు మాట్లాడుతూ .. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదని , దీని ద్వారా వేల కోట్ల రూపాయలు బీజేపీ ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల కోసం వాడుకుంటున్నారని, వీటిని వెంటనే ఎన్నికల కమిషన్ బహిర్గతం చేయాలని ఎస్బీఐ వెంటనే ఈ బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్బీఐ చైర్మన్ బీజేపీకి నరేంద్ర మోడీకి లోపల సహకరిస్తున్నారని, అందుకే సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారని, సుప్రీంకోర్టు వెంటనే వివరాలు ఇవ్వాలని ఆదేశించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు దేశ ప్రజలందరికీ ఈ ఎలక్టోరల్ బాండ్ల వివరాలు తెలుపాలని అందులో నైతికత ప్రజలను అర్థం చేసుకుంటారని, దీంతో బీజేపీ నిజాయితీ ప్రజలకు బట్టబయలవుతుందని తెలిపారు. ఆర్బీఐ చైర్మన్ శక్తి కాంత్ దాస్, బీజేపీ నాయకుని గా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. అవినీతి రహిత పాలన అందిస్తామన్న బీజేపీ నేతలు ఈ బాండ్ల ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలనాయకులు. విజయ్, భారతీయుడు, శివ, ఖాజా , మొగిలన్న పాల్గొన్నారు.


ఆత్మకూరులో..



మదనాపురంలో..

ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్‌దే విజయం



– ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి : రాష్ట్రంలో జరగబోయే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే ఘన విజయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జరగబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ పాలన మొత్తం అవినీతి, అక్రమాలతో నిండిందని , అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ నీ జిల్లా ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించడం అందుకు నిదర్శనమన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం చేసిందని, ప్రాజెక్టుల విషయంలో వివక్షచూపారన్నారు. కమీషన్లపేరిట ప్రజాధనం లూటీ చేశారన్నారు. ఇక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీలను పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో అభివృద్ధి అనేదే లేకుండా పోయిందనిన్నారు. రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లోహస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పనులలో అవకతవకలుండొద్దు : ఎంపీడీఓ



మదనాపురం : పనులలో అవకతవకలు ఉండరాదని ఎంపీడీఓ చెన్నమ్మ అన్నారు. సోమవారం మదనాపురం మండలంలోని దంతనూర్, శంకరమ్మ పేట గ్రామాల్లోని నర్సరీలను,ల్యాండ్ లెవల్,ఫీడర్ చానెల్ పనులను ఆమె పరిశీలించారు. నర్సరీలో ప్రతి మొక్కను కాపాడాలని, వేసవి కాలంలో మొక్కల ఎదుగుదలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ల్యాండ్ లెవల్ పనులను వేగవంతంగా చక్కగా చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు విక్రమ్ గౌడ్,లక్ష్మి నారాయణ, నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



పెబ్బేరు : వచ్చే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటా లని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి టీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందేల కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని , దానిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయితో పాటు పాలకవర్గం సభ్యులు ఇరు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నరేంద్ర కుమార్‌కు ఘన సన్మానం



వనపర్తి : దక్షిణ భారతదేశ బెస్ట్ డాక్టర్ అవార్డు అందుకున్న వనపర్తి మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్‌ను జిల్లాకు చెందిన పలువురు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడారు. ఈ మధ్య దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక అవార్డు రాష్ట్రంలోని మూడు విభాగాల్లో ప్రావీణ్యం సాధించిన, మూడు విభాగాల వ్యక్తులను గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చేతుల మీదుగా. స్మారక అవార్డు ప్రకటించారని తెలిపారు. ఆ ప్రకటనలో ముఖ్యులుగా డాక్టర్ నరేంద్ర కు మార్ ఉండడంతో పాటు ఆయనకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మా నించి అవార్డు అందజేశారు. దీంతో వనపర్తి పట్టణానికి వనపర్తి జిల్లాకు పేరు వచ్చిందని, వనపర్తికి పేరు తెచ్చిన మన జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ కుమార్ ను ఐక్యవేదిక ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఇలాంటి వ్యక్తులు వనపర్తిలో పనిచేస్తూ వనపర్తికి మంచి పేరు తెచ్చిపెట్టడం శుభసూచకమన్నారు. ఇలాంటి వారిని వనపర్తి ఆదరిస్తుందని వారికి ప్రజల తరపున తాము ముందుకు వచ్చి ఘనంగా ఈ సందర్భంగా సత్కరించామని తెలిపారు. డాక్టర్ నరేంద్ర కుమార్ సౌత్ ఇండియాలోని 30 వేల ఆపరేషన్లు చేసి రికార్డు సృష్టించారనన్నారు వారికి ఈ సందర్భంగా మేము ఈ చిరు సత్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ కళాకారుడు డప్పు స్వామి, దళిత సంఘ నాయకుడు గంధం సుమన్, నాయకులు శివకుమార్ ,శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠదామాలతో ఎంతో ఉపయోగం

మదనాపురం : తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైకుంఠ దామాల వల్ల ఎంతో ఉపయోగం ఉందని గ్రామస్తులు తెలిపారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో నిర్మించిన వైకుంఠ దామంలో సోమవారం తొలిసారిగా దహన సంస్కారాలు జరిగాయన్నారు. గ్రామానికి చెందిన సత్యనారాయణ శెట్టి అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అక్కడ వారి సంప్రదాయ రీతిలో దహనం చేసినట్లు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, అదికారులు వైకుంఠ దామాలను అన్ని సౌకర్యాలతో గ్రామాలలో నిర్మించడం పట్ల ప్రజలకు శ్రేయస్కరంగా ఉండటం ఆనందంగా బావిస్తున్నారు.

మామిడి తోటల రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



వనపర్తి : మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం చిట్యాల దగ్గరున్న మామిడి తోటలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి లు పరిశీలించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ సంవత్సరం మామిడి తోటలో పూత అధికంగా వచ్చిందన్నారు. దాదాపు ఆరు ఏడు సార్లు మందులు స్ప్రే చేసిన 80 శాతం పూత రాలి పోవడంతో మామిడి తోట రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అధికారులతో ప్రభుత్వం సర్వే చేయించి మామిడి తోట రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు భూగర్భ జలాలు నీరు ఇంకిపోవడంతో కొన్ని ప్రాంతాల్లో కాలువలకు నీళ్లు రాకపోవడం మామిడి తోటలకు నీరు లేక ఉన్న కాయలు కూడా చేతికి రాక పోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులను పెద్ద ఎత్తున నష్టపో యినందున రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి లు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కౌలు రైతు రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలి

- వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్



మదనాపురం : పార్లమెంట్ఎన్నికల్లో సత్తాచాటాలని, దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఉండాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కుల అనురాధ నాగన్న యాదవ్ అధ్వర్యంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలకు దాదాపు 150 మందికి సోమవారం కాంగ్రెస్ కండువాలు కప్పీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడారు. కేంద్రప్రభుత్వం, తెలంగాణ బీఆర్ఎస్ రెండు ఒక్కటిగా ఉండి ప్రజలను అయోమయంలోకి నెట్టేశారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని స్థానాలను గెలిపించుకుని సీఎం రేవంత్ సమక్షంలో రాహుల్ గాంధీకి కాను కగా అందించాలని కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పక అందించి అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలలలో ఎక్కడ కూడా అవినీతి లేదన్నారు. గత బీఆర్ఎస్ లో మట్టి, ఇసుక వనరులను తరలించి అక్రమార్కులు మాజీ ఎమ్మెల్యే సహకారంతో ఎదిగిపోయారన్నారు. కేజీబీవీని సందర్శించి వసతులను పరిశీలించారు. పాఠశాలకు కాంపౌండ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీడీవోకి సూచించారు. డబుల్ బెడ్రూం ఇండ్లలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్, మండల అధ్యక్షులు నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజా మైనోద్దీన్, నాయకులు హనుమాన్ రావ్,మహదేవన్ గౌడ్, గోపిస్వామి, మ హేష్ , ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీకి నష్టం చేసిన ద్రోహులేవరో తేలింది

- గోపాల్పేట మండలం పార్టీ సమావేశంలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి : గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీకి నష్టం చేసినా ద్రోహులేవరో తేలిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఉమ్మడి గోపాల్ పేట మండల బీ ఆర్ యస్ పార్టీ కార్యకర్తల సమావేశం పద్మావతి గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాబోవు ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా తీర్పు బీ ఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా ఉండబోతోందని నాయకులు, కార్యకర్తలు కసిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అయితే విస్తృత ప్రయోజనాల కోసం బీఎస్పీ పార్టీతో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల వ్యతిరేకత మొదలైందని, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది 6 గ్యారెంటీలు కావని, 420 మోసం హామీలన్నారు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత కాంగ్రెస్ పార్టీకి లేదని ఇచ్చిన హామీలు రైతు బంధు, రైతు ఋణ మాఫీ, ధాన్యం కొనుగోలుపై 500 బోనస్ హామీలు నిలుపుకోలేదని అన్నారు. రైతులకు సాగనీరు, కరెంట్ ఇవ్వలేకపోవడం వల్ల రైతులు సాగు చేసిన పంటలను మూగజీవులకు మేత్తగా వేసే దుస్థితి దాపురించిందన్నారు. చివరి యాసంగి పంటకు నీళ్ళు ఇచ్చిన ఘనత కేసిఆర్ అని తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణను ప్రపంచ పటములో నిలిపిన నాయకుడు కేసిఆర్ అని అన్నారు. నాయకులు, కార్యకర్తలపై నేను పూర్తి విశ్వాసంతో ఉన్నానని అదే విశ్వాసంతో పని చేసి ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికలో విజయానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా పార్టీకి ద్రోహం చేసిన వారిని క్షేమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగా అభివృద్ధి చేస్తుందన్న నమ్మకం లేదని మనం మంజూరు చేసిన అభివృద్ధి పనులు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీనీ డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలో మెజారిటీ ప్రజాప్రతినిధులుగా ఉన్న మనం మన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాగం తిరుపతిరెడ్డి, కురుమూర్తి యాదవ్, చంద్రశేఖర్ నాయక్, నంది మల్ల అశోక్, ఎంపీపీలు సేనాపతి, తిరుపతయ్య, మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్, హర్యనాయక్, మతీన్, శ్రావణ్ కుమార్, వడ్డేమాన్ రవి, రాజారెడ్డి, బిల్లకంటి రాజు, మాజీ సర్పంచ్ శేఖర్ యాదవ్, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, గోపాల్ పేట, రేవెల్లి మండల నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | మార్చి 12, 2024 | www.navatelangana.com

.డీఈవో కార్యాలయంలో డిప్యుటేషన్ లను రద్దు చేయండి!



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరిపాలనాపరమైన విభాగాల్లో ఉపాధ్యాయ సర్వీసు అసోసియేషన్లలో క్రియాశీలకంగా బాధ్యతల్లో ఉన్న ఉపాధ్యాయులు జిల్లా ఏర్పడినప్పటి నుంచి 8 సంవత్సరాలుగా పాఠశాలలకు పోకుండా డీఈవో కార్యాలయంలోనే దీర్ఘ కాలికంగా విధులు నిర్వహిస్తున్నారని వారి డిప్యుటేషన్ రద్దు చేసి తక్షణమే వారి వారి పాఠశాలలకు కేటాయించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష సైన్స్ సమావేశాలు ఇతర అధికారిక అంశాల్లో అతిగా జోక్యం చేసుకుంటూ వారి అనుయాయులకు విధులు కేటాయించడం లేదా తగు సమాచారమిచ్చి వారికి లబ్ధి చేకూరేలా చేస్తున్నారని మిగిలిన వారిపై వివిధ ప్రాతిపదికలపై తీవ్ర వివక్ష చూపుతున్నారన్నారు. వివిధ రాజకీయ కార్యక్రమాల్లో కూడా తలదూరుస్తూ వివాదాస్పదమవుతున్నారన్నారు. చాలా సందర్భాల్లో డిఇవో గారిని కూడా మిస్ గైడ్ చేస్తున్నారని వారు తెలిపారు.ముఖ్యంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత అధిగమించడానికి గత రెండేళ్లుగా "పని సర్దుబాటు" పేరిట తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలనుండి సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి కేటాయించాలి. కాని కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పైన పేర్కొన్న ఉపాధ్యాయులు గత ప్రభుత్వంలోని రాజకీయ నాయకుల, మంత్రి గారి ప్రాబల్యాలతో తమకు అనుకూలమైన వారికి డిప్యుటేషన్ లు ఇప్పిస్తూ చివరకు మిస్ గైడ్ చేస్తున్నారని వారు ఆక్షేపించారు. ఈ డిప్యుటేషన్ ల పర్వం ఇప్పటికీ కొనసాగుతూ ఉన్నది. దీనిపై డీఈఓకి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి వారిపై ఎటువంటి చర్యలు లేవన్నారు.ఇది సర్దుబాటు కాదని కొందరు ఉపాధ్యాయులకు చేసిన వెసులుబాటు అనీ వారు పేర్కొన్నారు.కనుక ఇట్టి వివాదాస్పద వైఖరితో కూడుకున్న ఉపాధ్యాయుల డిప్యుటేషన్ వెంటనే రద్దు చేసి వారిని పాఠశాలకు కేటాయించాలని, ఆ స్థానాల్లో నిబంధనల మేరకు అనుభవజ్ఞులను నియమించాలని డిమాండ్ చేశారు.అధికారులను కలిసిన వారిలోజిల్లా కార్యదర్శులు పి.మహేశ్ బాబు, కె.శంకర్, ఆర్.లక్ష్మణ్,ఎం.శ్రీనివాస్ జిల్లా పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కలలు సాకారం

నవతెలంగాణ- అచ్చంపేట



ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కలలు సహకారం అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధుకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళ అధికారంలో ఉన్నప్పటికీ పేదలకు డబుల్ బెడ్ రూములు ఆశ చూపించి, వారి ఆశలను అడియాశలు చేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రనాళిక పద్ధతిగా అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం , 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షలు ఆరోగ్య ఖర్చులకు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సోమవారం నుంచి తొలి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలును భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. తొలి విడత రాష్ట్రవ్యాప్తంగా 95,235 ఇందిరమ్మ ఇండ్లకు గ్రీన్ సిగ్నల్, రూరల్లో 57,141 ఇండ్లు, అర్బన్ లో 38,094 ఇండ్లు ఈ ఆర్థిక ఏడాది 4,16,500 ఇందిరమ్మ ఇళ్లు లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో 3500 మంది నిరుపేదలకు సొంతింటి కల నెరవేరేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృషి చేస్తున్నారని అన్నారు.

భారత రాజ్యాంగం మార్చాలనే మాట సభము కాదు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

కర్ణాటక సీనియర్ ఎంపీ ఆనంద్ కుమార్ యజ్ఞ 400 సీట్లు బిజెపికి వస్తే భారత రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని మార్చేస్తాం అనే మాట వెనక్కి తీసుకోవాలని జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు గిద్ద విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దాదాపు 75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్రంలో లౌకిక ప్రజాస్వామ్యం జరుగుతుంది. కానీ భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు బిజెపి నాయకులు మంతనాలు జరుపుతున్నారు. మరి కొందరు పబ్లిక్ గా అక్కడక్కడ భారత రాజ్యాంగం మార్చాలని కొందరు నాయకులు మాట్లాడుతున్నారు. భారతీయ జనతా పార్టీ మీ ఆలోచన మీ నిర్ణయాలను భారత రాజ్యాంగం మార్చాలనే మీ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి లేకుంటే భారత రాజ్యాంగం మార్చాలని ఏ ఒక్కరు మాట్లాడిన వారిపై చట్ట పరమైన కేసులు పెడతామని అన్నారు. భారత భారతదేశాన్ని పరిపాలించడానికి సరైన లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు ఉపాధి ఆరోగ్యం చదువు కులమతాలతో సంబంధం లేకుండా ప్రజలను సరైన విధంగా పాలించడానికి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సరైన ప్రభుత్వాన్ని ఎంచుకోవాలని అన్నారు.

ఆనారోగ్యంతో అరుణ, గడ్డం రాముడు మృతి



నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పరిధిలోని చౌటబెట్ల గ్రామానికి చెందిన గడ్డం రాముడు ఆనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ గారు ఈ రోజు గడ్డం రాముడు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్యపడవద్దన్ని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి ఆయన భరోసా కల్పించారు. కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బొబ్బిటి మల్లారెడ్డి సతిమణీ బొబ్బిటి అరుణమ్మ సోమవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వారి తల్లి బీరం బిచ్చమ్మ బొబ్బిటి అరుణమ్మ పార్థివదేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి మల్లారెడ్డి భార్య బొబ్బేటి అరుణ పార్థివ దేహనికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు,గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో 11 ఫిర్యాదులు

నవతెలంగాణ కందనూలు



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 11 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబం ధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని ఎస్పీ ఆదేశించారు.

ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్ ఈ

నవతెలంగాణ- కల్వకుర్తి



పట్టణంలోని ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు కేంద్రాన్ని జిల్లా ఎస్ ఈ లీలావతి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వేసవి ని దృష్టిలో ఉంచుకుని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. బోరు బావులకు సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్ కాకపోతే వాటి స్థానంలో వెంటనే మరోటి అమర్చాలని ఆమె సిబ్బందికి సూచించారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని ఈ విషయాన్ని సిబ్బంది గుర్తించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆమె వెంట స్థానిక ఏ ఈ శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎలక్ట్రోరల్ బాండ్లను రద్దు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ కందనూలు

ఎలక్ట్రోరల్ బాండ్లను బహిర్గెట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ముందు నిరసన చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత జిల్లా నాయకులు అశోకు ,రామయ్య, సత్యనారాయణ శివరాం,రవి,కార్తీక్ ,చారి తదితరులు పాల్గొన్నారు

కొల్లాపూర్ : సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి శివ వర్మ అన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ముందు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి సలీం, పి రాజు, సురేందర్ ,బి రాజు ,సతీష్ రాముడు, సంజీవ్, శివ పాల్గొన్నారు.

వంగూరు : మోడీ ,బీజేపీ ప్రభుత్వ ఈఎన్నికల బాండ్ల కొనుగోలు విధానం పై వ్యతి రేకిస్తు వంగూర్ మండలకేంద్రంలో ఐఓబి బ్యాంకు ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యం లో నిరాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాములు, మల్లయ్య ,వెంకటయ్య, బాలమ్మ పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..

తాడూర్ : సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూర్ మండల కేంద్రంలో బ్యాంకు ముందు సోమవారం నిరసన చేసి అనంతరం బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు,కృష్ణరాజు, చంద్రయ్య పాల్గొన్నారు

కల్వకుర్తి : ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలని కోరుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదుట నాయకులు సోమవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సి ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, బాలస్వామి, శివరాములు, చంద్రయ్య, పరుశరాములు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: ఎలక్ట్రోరల్ బాండ్లను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో ప్లే కార్డులతో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈశ్వర్ , సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్ హనుమంతు, రాజు, తిమ్మస్వామి, శివ శంకరు, కృష్ణ ,సురేష్, ఆదిలక్ష్మి, గోవిందమ్మ చిట్టెమ్మ, కళ్యాణ్, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ బాండ్లను ఎస్బిఐ బహిర్గతం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పెబ్బేటి శంకర్, చంద్రయ్య, బాలస్వామి ,సీపీఐ(ఎం) నాయకులు రవి, రాజు ,రాముడు ,శివ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : ఎలక్ట్రోరల్ బాండ్లను రద్దు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం యూనియన్ బ్యాంక్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి నరసింహ, గ్రామ కార్యదర్శి పి. రవి, గ్రామ కమిటీ నాయకులు లక్ష్మయ్య, వెంకటస్వామి, డేగ వంశీ, రాజేష్, అలివేల తదితరులున్నారు.



తాడూరులో..



వంగూరులో..



కోడేరులో..



కొల్లాపూర్‌లో..



పెద్దకొత్తపల్లిలో..



పెంట్లవల్లిలో..

మహిళలు స్వయం ఉపాధిలో సంకల్పబలంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-తెలకపల్లి

మహిళలు ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిలో సంకల్పబలంతో నైపుణ్యం చాటి ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా డి ఆర్ డి ఓ చిన్న ఓబులేష్ అన్నారు. సోమవారం ఎస్బిఐ ఆర్సెటి రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ పథకంలో వందరోజులు పని దినాలు అయిపోయినా వారి కుటుంబంలోని 18 సంవత్సరాలు పైబడిన వారికి 35 మంది యువతీలకు మగ్గం ఎంబ్రాయిడింగ్ శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య తెలకపల్లి ఆధ్వర్యంలో ఈ శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ చిన్న ఓబులేసు అడిషనల్ డి ఆర్ డి ఓ లక్ష్మీనారాయణ ఏపీడి శ్రీనివాసులు ఎండిఓ కృష్ణయ్య డీపీఎం సుధాకర్ ఏపీఎం నిరంజన్ ఏపీఓ మల్లేష్ ఎస్బిఐ శిక్షకులు చంద్రశేఖర్ మరియు ఫరీదా అతుల్ సీసీలు అలివేల పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి

కందనూలు : నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గత ఏడు సంవత్సరాలుగా వెట్టిచాకి గురవుతున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులు జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలు తక్షణమే అమలు చేయాలన్నారు. కార్మికుల జీతాల చెల్లింపులో భారీ అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్న ప్రస్తుత ఎస్ ఎస్ సి ఏజెన్సీ నీ బ్లాక్ లిస్టులో పెట్టి రద్దు చేయాలని,ఆకలి గోస తీర్చాలని సోమవారం ఉదయం ఏడు గంటల నుండే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు. వైద్యశాఖ అధికారులు పోలీసులతో కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తే కార్మికుల బగ్గుమని సమ్మెను ఉధృతంగా కొనసాగించారు. దీనితో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు దిగివచ్చి కార్మికులతో చర్చలు జరిపి ఎస్ ఎస్ సి ఏజెన్సీ అక్రమాలపై విచారణకు కమిటీని నియమించి వారం లోపట చర్యలు తీసుకుంటామని, టెండర్లపై కూడా పై అధికారులతో చర్చించి సత్వరమే పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలికంగా సమ్మెను విరమించి విధుల్లో చేరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ జిల్లా నాయకులు బాల పీరు, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మధు గౌడ్, ఆస్పత్రి కార్మికులు బాల కిష్టమ్మ, రంజాన్ బి,బాలమణి,రాధ,అజ్మీర, గౌరమ్మ మహేశ్వరి,మనెమ్మ,సంతోషమ్మ, నాగమణి, మహేశ్వరి, అలివేల బురాన్ బి,మనెమ్మ,రేణుక,జ్యోతి, బాలకృష్ణ, యాదగిరి,రాజు, పెద్ద నిరంజన్,జమీర్, వెంకటేష్,రఘు,ఖలీల్ పాల్గొన్నారు.

ఇంటి పన్నులు పూర్తిగా వసూలు చేయాలి..

నవతెలంగాణ -ఊరుకొండ

ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు మార్చి 31 లోపు ఇంటి పనులు పూర్తిగా వసూలు చేయాలని.. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా అందేలా చూడాలని డీఎల్పిఓ బి. శ్యాంసుందర్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యాన్ని ఆయన ఆకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా శ్యాం సుందర్ మాట్లాడుతూ.. ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఇంటి పన్నులు 100% వసూలు చేసి చూపించాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారి పై ఉందని పేర్కొన్నారు. గుండ్లగుంట పల్లి పంచాయతీ కార్యదర్శి సాయి రూప 95% ఇంటి పన్నులు వసూలు చేయడంపై డిఎల్పిఓ ఆమెను అభినందించారు. దిగబోయినపల్లి పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ 91 శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు డీఎల్పీఓ కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మోతిలాల్, హరికృష్ణ, సాయి రూప, రాములు ఉన్నారు.

బీసీ డిక్లరేషన్ పై నాగర్ కర్నూల్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హర్షం

నవ తెలంగాణ కందనూలు

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీసీలకు టిడిపి - జనసేన కూటమి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు పెద్దపీట వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని అన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలివ్వాలి



నవ తెలంగాణ- కల్వకుర్తి

గ్రామపంచాయతీ కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు అనంతరం వినతి పత్రాన్ని అధికార పార్టీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివరాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ తాలూకా అధ్యక్షులు మహేష్, శంకర్, అర్జున్, పరుశరాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : గ్రామపంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు. డి ఈశ్వర్ సోమవారం పట్టణంలో గ్రామ పంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మెల్యేల క్యాంపు ముట్టడిలో భాగంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు కార్మికులతో కలిసి ధర్నా చేశారు. కీర్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, కొల్లాపూర్ అధ్యక్షులు మాబు, కార్యదర్శి బాలస్వామికోడేరు మండల అధ్యక్షులు రాములు, కృష్ణయ్య, మామయ్య, కోడేరు పెద్దకొత్తపల్లి పెంట్లవెల్లి కొల్లాపూర్ మండలాల కార్మికులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేజీవితచరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



స్త్రీల జీవితాల్లో వెలుగుని పోలని సావిత్రి భాయి పులే అప్పటి కట్టుబాట్లకు విరుద్ధంగా స్త్రీలు చదువుకుంటేనే సమాజం లో గౌరవంగా బ్రతుకుతారని భావించి భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి స్త్రీలకు ప్రత్యేక ఆశ్రమాలు ఏర్పాటు చేసి స్త్రీల కోసం మొదటి ఉపాధ్యాయులుగా పనిచేసిన సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపాఠ్యపుస్తకాలలో చేర్చాలని తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షుడు బోల్లే విష్ణు ప్రభుత్వం డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని సందర్భంగా ఆమె నిద్రపడానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల చదువు కోసం కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే సేవలు మరువలేమని, తెలంగాణ దండోరా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బొల్లె విష్ణు అన్నారు.పూలే దంపతుల ఆశయ సావిత్రి బాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని,అదే విధంగా జనవరి 3ను అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే పూలేకు సంబంధించిన చరిత్రను పాఠ్యాంశాలలో అంతర్భాగం చేసి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నరు.పూలే జీవితాలు, రచనలు, కార్యచరణ తదితర అంశాలపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరపడానికి అధ్యయన కేంద్రాలు ఏర్పరచవలసిన అవసరం ఉందని వీరి చరిత్ర భావిత అన్నలకు అవసరం ఉందని ఆయన అన్నారు.

ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు.

నవ తెలంగాణ కందనూలు

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరసోదరీ మణులకు శుభాకాంక్షలు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు పెండింగ్లో ఉన్న లెప్రసీ డబ్బులు వెంటనే చెల్లించాలని పెండింగ్లో ఉన్న పారితోషకాలు వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ కి ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే గీత ఆశ వర్కర్స్ శకుంతల సువర్ణ లక్ష్మీ జయశ్రీ గౌరమ్మ పార్వతి షమీం కృష్ణవేణి భాగ్యమ్మ అలివేల, వెంకటమ్మ ,చంద్రకళ, లక్ష్మి శ్రీదేవి, పాల్గొన్నారు

కల్వకుర్తి : ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో సోమవారం పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సుధాకర్ లాల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఆశ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షురాలు యాదమ్మ జహీదా, ప్రభావతి, స్వప్న సూర్య కళ, విద్యారాణి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు లెప్రసీ సర్వే చేసిన 2022- 2023 వ సంవత్సరం పెండింగ్ లో ఉన్న బకాయి డబ్బులు చెల్లించాలంటూ అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో





ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ , ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే రజిత , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. దేశ నాయక్ ,ఆశా వర్కర్లు సైదమ్మ , శివ లీల, లక్ష్మి ,పారిజాత, మణెమ్మ , మన్ననూరు , పీహెచ్ఎస్సి నుండి శ్యామల పద్మ , ఉప్పునుంతల పిహెచ్సి నుండి శ్రీమతమ్మ, పద్మ లింగాల, అంబటి పల్లి పీహెచ్సీల నుండి ఆశ వర్కర్లు బల్మూరు పీహెచ్సీ నుండి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : సోమవారం పట్టణంలో లెప్రసీ సర్వే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాల యంలోని డిఆర్ఓ జమీల్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ,ఆశా వర్కర్ జిల్లా నాయకురాలు శ్రీదేవి శివలీల పద్మ అన్నపూర్ణ కల్పన గౌరమ్మ నాలుగు మండలాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చికెన్ సెంటర్ ప్రారంభం



ఉట్కూర్ : మండల కేంద్రంలో నూతనంగా చికెన్ హలీం సెంటర్‌ను మక్తల్ శాసన స భ్యులు వాకిటి శ్రీహరి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సూర్య పకాశ్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి , కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రెహ మాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు లింగం , మాజీ సర్పంచ్ ఖాజా , కాంగ్రెస్ నాయ కులు జలాల్, చికెన్ సెంటర్ నిర్వాహకులు , కాంగ్రెస్ నాయకులు సమీతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రోరల్ బాండ్లు బహిర్గతపరచాలి : సీపీఐ(ఎం)



నారాయణపేటటౌన్ : సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేసిన ఎస్బీఐ బ్యాంక్ చైర్మన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ ప్రభుత్వం అవినీతిని బయట పెట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్బీఐ బ్యాంకు ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గోపాల్, సీపీఐ(ఎం) నాయకులు అంజిలయ్య గౌడ్‌లు మాట్లాడుతూ ఎలక్ట్రోల్ బాండ్లను ఎస్బీఐ సంస్థ సిబ్బంది బహిర్గతం చేయాలని కేంద్రప్రభుత్వం అవినీతిని ప్రజల ముందు బయట పెట్టాలని ఈ విధమైన జాప్యానికి సహకరిస్తున్న ఎస్బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలని, ఎలక్ట్రో రోల్ బాండ్ల వివరాలు సుప్రీంకోర్టు గడువు మేరకు బహిర్గత పర్చాలని , అవినీతికి పాల్పడ్డ బీజేపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు జోషి, మొగులప్ప, నారాయణ , వెంకటప్ప, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

రేపు సంగంబండకు డిప్యూటీ సీఎం, సాగునీటి పారుదల మంత్రి రాక

మక్తల్ : సంగంబండ రిజర్వాయర్‌లో లెవల్ కెనాల్ పనుల్లో భాగంగా సుమారు 400 మీటర్ల బండరాయిని తొలగించే పనులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిసారీ ఎన్నికల సాకుగానే సంగంబండ బండరాయిని చూయించి ఓట్లు దండుకున్నారని, దాదాపు ఇరవైఏళ్లుగా బండరాయిని పరిష్క రించే యత్నం గతంలో చేయలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగంబండకు శాశ్వత పరిష్కారం చూయించాలనే ఉద్దేశంతో...గెలిచిన వెంటనే కేవలం 18 రోజుల్లోనే సంగంబండ ఫైల్ కు పరిష్కారం దిశగా కృషి చేశానని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను కలిసి...సంగంబండ వాసులకు రావాల్సిన కూలీ పరిహర నిధులు దాదాపు 12 కోట్ల రూపాయలు ఇప్పటికే లబ్దిదారుల అకౌంట్లలో జమ చేశామని అన్నారు. దీంతో సంగంబండ బండరాయికి మోక్షం కలిగించే దిశగా...ఈనెల 13వ తేదీ బుధవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సంగంబండకు వచ్చి బండరాయిని తొలిగించే పనులకు శ్రీకారం చుట్ట నున్నారని తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు సంగంబండకు డిప్యూటీసీఎం భట్టివిక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ నేతలతో కలిసి బండరాయితోపాటు రిజర్వాయర్ గేట్ వద్ద హరితహోటల్ కు భూమిపూజ చేసే స్థలాన్ని పరిశీలించారు. రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాలు సంగంబండ, ఉజ్జెల్లి, గార్లపల్లివాసులు కేవలం 20వేలకే తమ భూములు కోల్పోయారని, వారికి పెండింగ్ లో ఉన్న నిధులను త్వరగా విడుదల చేశామని అన్నారు. దీంతోపాటు అనుగొండ, దాదన్ పల్లి, నేరడ్ గోమ్, భూత్పూర్ వాసులను సైతం ఆదుకునే దిశగా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దశాబ్దాల కల అయిన సంగంబండ రిజర్వాయర్ లో లెవల్ కెనాల్ పనులకు అడ్డు తొలగనుందని, గూర్లపల్లి, వనయకుంట, దాసర్ దొడ్డి, తిర్మలాపూర్, వడ్వాట్, అమ్మపల్లి, అడవిసత్యారం, మాగనూరు ప్రాంతాల్లో సుమారు 7వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. అతిత్వరలో కెనాల్ పనులు పూర్తిచేసి, ఆయా గ్రామాలకు సాగునీరు అందించ డమే ధ్యేయమని అన్నారు. దీంతోపాటు పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మక్తల్ మండలంలోని భూత్పూర్ రిజర్వాయర్ నుంచే ప్రారంభమవుతుందని, దాదాపు 30వేల ఎకరాలకు మక్తల్, ఉట్కూర్ మండలాలకు సాగునీరు అందనుందని, ప్రాజెక్ట్ పేరులో మఖ్తల్ ను చేరుస్తూ, మఖ్తల్-పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంగా మార్చాలని సీఎం రేవంత్ ను అడిగిన వెంటనే.... ఏకంగా గెజిట్‌ను మారుస్తూ ప్రాజెక్ట్ పేరును మక్తల్-పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంగా మార్చాలని,ఈ క్రెడిట్ అందరికీ దక్కుతుందని అన్నారు. బుధవారం జరిగే మంత్రుల సభకు మక్తల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలనుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, కట్టా సురేశ్ గుప్తా, సత్యారెడ్డి, చెన్నారెడ్డి, కావలి తాయప్ప, కావలి ఆంజనేయులు, కేశవరెడ్డి, కావలి రాజేందర్, కల్లూరి గోవర్దన్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల.. పెండింగ్ బిల్లు చెల్లించాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. గుడ్డుకు సపరేటు బడ్జెట్ కేటాయించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫామ్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు జోషి , తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ధర్నా శిబిరానికి వచ్చిన తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు తిరుపతమ్మ , పేట పట్టణ అధ్యక్షులు జయంతి , నారాయణపేట మండల నాయకులు వెంకటమ్మ, కోస్గి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు మణిమాల , మద్దూరు మండల అధ్యక్షులు గోవిందమ్మ, సత్యమ్మ తదితరులతో పాటు వంద మంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మరికల్ : మరికల్‌తో పాటు మండలంలోని పల్లెగడ్డ గ్రామంలో గ్రామ అభివృద్ధిలో బాగంగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ .సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెగడ్డ గ్రామానికి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో సీసీరోడ్డు పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో సీసీరోడ్డు పనులకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు విన్నితమ్మ, మండల అధ్యక్షుడు బెలగొంది వీరన్న, ఓబీసీ అధ్యక్షులు జి.కృష్ణయ్య, పల్లెగడ్డ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీసీ రోడ్ నిర్మాణానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాములు, వెంకట్రాములు, పాండు,చిన్న రాయుడు,కె.కృష్ణయ్య మరికల్ మండల నాయకులు, కంచరి హరీష్, పేరి రామకృష్ణ రెడ్డి, కాటే కొండ ఆంజనేయులు, శ్రీ కాంత్ రెడ్డి, జె మల్లయ్య, కాటేప్ప, రాజమూరు సంజీ వరెడ్డి, పీ.రామకృష్ణ , వెంకట్ రాములు, శ్రీరాములు , గుర్రాల రాములు, శాఖ కడప రాములు, రాజేందర్ ,చిన్న రాయుడు ,చంద్రయ్య , రాములు ,వీ.రవి. పల్లెగడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు.



జిల్లా వెబ్‌సైట్‌ను అప్‌డేట్ చేయాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : నారాయణ పేట జిల్లా కు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను అప్‌డేట్ చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచి ంచారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డు తూ అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించినా ఆయా కార్యక్ర మాల ఫోటోలను జిల్లా వెబ్ సైట్ లో పొందుపర్చాలన్నారు. శాఖల వారీగా సమాచార హక్కు చట్టం (ఆర్.టీ.ఐ) కింద వచ్చిన దరఖా స్తులను క్లియర్ చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రజాపాలన దరఖాస్తులను నిశి తంగా పరిశీలించి ఎండార్స్ చేసి కలెక్టరేట్ కు పంపించాలన్నారు. అన్ని శాఖల అధికా రులు ఎపిక్స్ కార్డులు ఇవ్వాలన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు కోసం ఆన్ లైన్ లో వివరాలను వారం రోజుల్లోపు జిల్లా పంచాయతీ అధికారికి పంపించాలని ఆదే శించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో నర్సింగరావు,





అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం తనిఖీ ..

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో కార్యాలయంలో ఒకరిద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, అటెం డర్లు తప్పా అన్ని సెక్షన్లలో మిగతా అధికారులు, ఉద్యోగులు, ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ కార్యాల యంలోని హాజరు రిజిస్టర్‌తో పాటు బయోమెట్రిక్ హాజరు యంత్రాన్ని పరిశీలించారు. బయో మెట్రిక్ హాజరు లిస్టు ప్రింట్ తీసి తనకు పంపించాలని అక్కడున్న ఉద్యోగిని ఆదే శించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాల యానికి సమయానికి హాజరుకాని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించి రెండు రోజుల వేతనాన్ని నిలిపి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రత్యేక కౌంటర్‌ను ఎవరు నిర్వహి స్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి ఎవరెవరూ ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఈ నెల 13 వరకు సెలవు పెట్టినట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. అంతకు ముందు కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షాకేంద్రాన్ని పరిశీలించి, ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తు న్నారని, ఎవరైనా పరీక్షకు గైర్హాజరు అయ్యారా అని కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.

మౌంటెన్ సైకిల్ రేస్‌లో క్రీడాకారుల ప్రతిభ



మక్తల్ : ఈ నెల 9,10 వ తేదీలలో మెదక్ జిల్లా రామాయణంపేటలో జరిగిన 8 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైకిల్ రేస్ ఛాంపియన్షిప్‌లో, నారాయణపేట జిల్లా నుంచి మొదటిసారిగా 6 మంది బాలబాలికలు పాల్గొని, సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచారని జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బీ.గోపాలం తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాలురు 10 కి.మీ సైకిల్ రేసులో యు. వినయ్ కుమార్ 7 వ స్థానం, ఎం. శ్రీ చాతుర్య 9 వ స్థానం. అబ్దుల్ రెహ్మాన్ 20వ స్థానం. బాలికలు వి .అక్షర 12వ స్థానం, బీ.మహేశ్వరి 15వ స్థానం, అబ్దుల్ రెహ్మాన్ 20వ స్థానం . 16 సంవత్సరాల లోపు బాలుర 15 కిలోమీటర్లు సైకిల్ రెస్ లో డి. చక్రవర్తి 11వ స్థానం సంపాదించిన నారాయణపేట జిల్లా బాలబాలికలకు, తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ. మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ రావు ,మెదక్ జిల్లా అధ్యక్షుడు జానకిరామ్, అబ్జర్వర్ మనోహర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందినట్లు తెలిపారు. నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీ .గోపాలం పీఈటిగా రిటైర్మెంట్ పొంది, 68 సంవత్సరాల వయసులో కూడా క్రీడా అసోసియేషన్లు మెయిన్టైన్ చేస్తూ, క్రీడాకారులను తయారు చేస్తున్నందుకు, వారిని ప్రోత్సహించినందుకు రాష్ట్ర సైకిలింగ్ అధ్యక్ష కార్యదర్శులు పీ .మల్లారెడ్డి, విజయ కాంతారావు, సైకిలింగ్ కోచ్ యాదగిరి, జానకిరామ్, మనోహర్, జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బీ .గోపాలంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ రావూఫ్, గోవింద్ పాల్గొన్నారు.



ధర్మన్న కుంట చెరువును పరిశీలించిన జిల్లా ఇరిగేషన్ అధికారులు



మరికల్ :మరికల్ ధర్మన్న కుంట చెరువును జిల్లా ఇరిగేషన్ అధికారులు సోమవారం పరిశీలించారు. మరికల్ మండల కేంద్రంలోని ధర్మన్న కుంట చెరువును కొందరు అక్రమాలకు పాల్పడి కనుమరుగు చేస్తున్నారని ఇటీవల నవతెలంగాణలో వచ్చిన వార్తకు నారాయణపేట జిల్లా ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్, మరికల్ మండల రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి మరికల్ ధర్మన్న కుంట చెరువును పరిశీలించారు. ధర్మన్న కుంట చెరువు విస్తీర్ణను మరికల్ మండల సర్వే అధికారులు పరిశీలించారు. ఈ చెరువులో వర్షం నీరు చెరువులో ఉండకుండా ముందస్తుగా మొర్రం వేయడం జరిగిందని అధికా రులు వివరించారు. ఇట్టి పూర్తి నివేదికను మండల రెవెన్యూ శాఖ అధికారితో పాటు జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని జిల్లా ఇరిగేషన్ అధికారులు కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ధర్మన్న కుంట చెరువును పరిశీలించిన వారిలో మరికల్ ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, సర్వేర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కంచె ఏర్పాటు చేస్తాం..



మరికల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిలోని ధర్మన్న కుంట చెరువు అక్రమాలకు గురవుతుందన్న వార్తకు స్పందించి ఇరిగేషన్ అధికా రులతో, రెవెన్యూ అధికారులతో పరిశీలించడం జరిగిందని తహసీల్దార్ సు నీత తెలిపారు. సోమ వారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మా ట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో గల ధర్మన్న కుంట చెరువులో ఉన్న కొందరికి పట్టాదారులకు నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. మరో రెండు రోజుల్లోపు (ఎఫ్టిఎల్ ఫిక్స్) కంచ ఏర్పాటు చేపిస్తామని తెలిపారు.

ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడుతారో .. అక్కడ దేవతలు కొలువుదీరుతారు

• పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప - మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



ఉట్కూర్ : ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడే దేవతలు కొలువుదీరుతారనే నానుడి మాట అక్షరాల సత్యమని మల్లేపల్లి గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప అన్నారు. సోమవారం మండలంలోని మల్లేపల్లి గ్రామ యూ పీఎస్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని పాఠశాలలో మహిళా ఉపా ధ్యాయులు వసుంధర స్రవంతిలను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మాట్లాడుతూ భారతదేశాన్ని భరతుడు అనే పురుష రాజు పరిపాలించినప్పటికీ ఒక స్త్రీ మూర్తి చిత్ర పటాన్ని భరతమాతగా పెట్టుకొని పూజించే గొప్ప సంస్కృతి మన భారతీయ సంస్కృతీ అన్నారు .ఈ దేశంలో ప్రవహించే నదులకు సైతం కృష్ణమ్మ , గంగమ్మ, నర్మదా, సింధు, కావేరి వంటి స్త్రీ మూర్తుల పేర్లు పెట్టుకొని పూజించే దేశం మన భారతదేశం అన్నారు. స్త్రీలు లేకపోతే జననం , గమనం , జీవం లేదని, అసలు సృష్టి లేదని అన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని అలాంటి స్త్రీ మూర్తి సర్వత్ర పూజనీయమని , స్త్రీలు నేడు అన్నీ రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడటం చాలా సంతోషదాయకం అని అన్నారు.అన్నింట్లో స్త్రీలకు సమాన అవకా శాలు కల్పించాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందిం దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు కృష్ణ, అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జ్ఞానసరస్వతి దేవాలయ వార్షికోత్సవం

• ఘనంగా శివపార్వతల కళ్యాణం

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని ఊరుకోండపేట గ్రామంలో గత సంవత్సరం ప్రారంభించుకున్న హరిహర జ్ఞాన సరస్వతి దేవాలయం నేటికి సంవత్సర కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా దేవాలయ నిర్మాణ దాతలు చిత్తనూరి కుటుంభ సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం దేవతామూర్తులకు రుద్ర, నమక, చమక, అభిషేక పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ భూమానంద స్వాముల వారి ఆధ్వర్యంలో రుద్ర మహా యాగం, భవద్గీత పారాయణం నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఉమ్మెత్తల మహేశ్వర్‌చే ప్రవచనములు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయప్రధాన అర్చకులు రాజుశర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో చిత్తనూరి కుటుంబ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్త బృందం సభ్యులు, గ్రామ ప్రజలు,, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటా..

• ప్రజా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి



ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేదల ప్రజలకు తన వంతు సహాయ, సహకారాలు అందించి ఆదుకుంటానని ప్రజా నాయకుడు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన వెంకటాపురం లక్ష్మయ్య (60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ప్రజా నాయకుడు కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తక్షణ సాయం కింద రూ.5వేల ఆర్థిక సాయాన్ని బాధితకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి యువజన సంఘం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | మార్చి 12, 2024 | www.navatelangana.com

ఒబేదుల్లా కౌత్వల్‌ని కలిసిన మండల నాయకులు



గట్టు : తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కౌత్వల్‌ని గట్టు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. గట్టు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు , కాంగ్రెస్ బ్లాక్ మండల అధ్యక్షులు గౌస్ , గట్టు మండల అధ్యక్షులు మహబూబ్ బాషాలు మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతం గట్టు మండలం గట్టు మండల కేంద్రంలో మైనార్టీ గురుకుల పాఠశాల లేదా కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో అరగిద్ద హుసేన్, షఫీ,పెంచికలపాడు హాలింపాషా, షకీల్, గొర్లఖాన్ దొడ్డి నూర్ బాషా, గట్టు రజక్ పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకోండపేట గ్రామంలో గత సంవత్సరం ప్రారంభించుకున్న శ్రీశ్రీ హరిహర జ్ఞాన సరస్వతి దేవాలయం నేటికి సంవత్సర కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా దేవాలయ నిర్మాణ దాతలు చిత్తనూరి కుటుంభ సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం దేవతామూర్తులకు రుద్ర, నమక, చమక, అభిషేక పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ భూమానంద స్వాముల వారి ఆధ్వర్యంలో రుద్ర మహా యాగం, భవద్గీత పారాయణం నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఉమ్మెత్తల మహేశ్వర్ గారిచే ప్రవచనములు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయప్రధాన అర్చకులు రాజుశర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో చిత్తనూరి కుటుంబ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్త బృందం సభ్యులు, గ్రామ ప్రజలు,, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ

జోగులాంబ గద్వాల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని నియోజక వర్గాలలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రాల అందజేయడంలో భాగంగా సోమవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పీఏ ఇంతియాజ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల పెండింగ్ జీతాలు చెల్లించి, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటా యించాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూ.10 లక్షల పరిహారం ప్రభుత్వం చెల్లించాలని, ఇన్సూరెన్స్ రూ.500 000 అమలు చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పీఎఫ్ , ఈఎస్ ఐ, ప్రమాద బీమా, గ్రాట్యువిటీ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.మృతి చెందిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.20వేల ఆర్థిక సాయం అందిం చేందుకు ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడీ తీసుకురావాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు రాజు,భీమన్న , తిమ్మప్ప, సుంకన్న, భాస్కర్, నరసింహ పాల్గొన్నారు.

పార్లమెంట్ వ్యవస్థ గొప్పది

- అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



జోగులాంబ గద్వాల : ప్రపంచంలోనే మన పార్లమెంట్ వ్యవస్థ గొప్పదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎం.ఎ.ఎల్.డీ కళాశాలలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ - మాక్ పార్లమెంట్ అనే అంశంపై భారత ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్ర మానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పార్లమెంట్ విశిష్టతను హక్కు లను బాధ్యతలపై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పాల్గొనిప్రతి భ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో,సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కళాందర్ భాష , నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ప్రొఫెసర్ కోట నాయక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతి నాయుడు,అధ్యాపక బృందం, ఎస్.వై.కే ప్రతినిధులు అనిల్, రాజేందర్ గౌడ్ , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వహించాలి

- మండల పంచాయతీ అధికారి పద్మావతమ్మ

ఉండవల్లి : కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు పంచాయతీలలో నెలకొన్న సమస్యలపై బాధ్యతతో విధులు నిర్వహించాలని మండల పంచాయతీ అధికారి పద్మావతమ్మ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో నీటి సమస్య తలేత్తకుండా గ్రామ మాలలోను బోర్లను పునరుద్దరించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, నీటి సమస్య , లైటింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీలోని కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గట్టు : మండలంలోని బలిగెరా గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన అమరవాయి సర్వేష్, బత్తాలయ్య అక్రమంగా ఇసుకను తరలిస్తున్నరని సమాచారంతో సోమవారం గట్టు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు ,హరి కుమార్‌లు పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుకోని వారిని విచారించగా సరైన పత్రాలు చూపాకపోవడంతో గట్టు పోలీస్ సిబ్బంది గట్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై. రామకృష్ణ తెలిపారు.

తారనాథ్‌కు ఘన నివాళి

జోగులాంబ గద్వాల : గద్వాల పట్టణంలో ఆదివారం సాయంత్రం అకాల మరణం చెందిన ఎల్ఐసీ రిటైర్డ్ ఉద్యోగి, ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ అధ్యక్షులు, సీఐటీయూ మాజీ ఉపాధ్యక్షులు తారానాథ్ మృతదేహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ గద్వాల పట్టణంలో సీఐటీయూ ఎదుగుదలకు తానానాథ్ ఎంతో కృషి చేశారని, ఎల్ఐసీఎంపాయిస్ యూనియన్ గద్వాల బ్రాంచ్ అధ్యక్షులుగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంతో కాలం పని చేసి కార్మిక వర్గానికి అండగా నిలిచారని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వారని ఆయన సేవలను కొనియాడారు. తారనాథ్ మృతి పట్ల సీఐటీయూ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి , జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ , గద్వాల పట్టణ బజారు హమాలీ యూనియన్ అధ్యక్షులు బాలకృష్ణ, కోశాధికారి రఘు, యూనియన్ నాయకులు అంజనేయులు, మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బహిర్గతపర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి

జోగులాంబ గద్వాల / ఉండవల్లి : సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. ఇచ్చిన గడువులోపు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను బహిర్గత పరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సింగరాజు మద్దిలేట డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపు మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లాలోని పోస్ట్ ఆఫీస్ ముందు, ఉండవల్లి మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాల సేకరణ రాజ్యాం గ విరుద్ధమని, ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యతిరేకి ంచిందని అన్నారు. ఎలక్టో రల్ విధానాన్ని రద్దుచేసి కార్పొ రేట్ దాతల వివరాలు బహిరంగ పర్చాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొ న్నారు. మార్చి 6తో సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు తీరిందని, కానీ ఎస్బీఐ బ్యాంకు ఇంకా మూడు నెలల సమయం కావాలని సుప్రీమ్ కోర్ట్‌లో పిటిషన్ దాఖాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ఎస్బీఐ బ్యాంకు మొత్తం డిజిటల్ పద్ధతిలో తన కార్యకలాపాలు కొనసా గిస్తున్నదని, అటువంటప్పుడు ఎందుకు ఆలస్యం అవు తుందని ప్రశ్ని ంచారు.కేవలం ఎలక్టోరల్ బాండ్ల నిర్వహ ణకు ఐటీ సిస్టమ్ అభివృద్ధి చేయడానికి





ఎస్బీఐ దాదాపు 60 లక్షలు ఖర్చు చేసిందని దాని నిర్వహణకు మరో 89 లక్షలు ఖర్చు చేసిందని అన్నారు . అంత ఖర్చు చేసి ఇంకా మూడు నెలల సమయం ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న డిజిటల్ ఇండియా అంటే ఇదేనా అని ఎద్దేవాచేశారు. ఏ రాజ కీయ పార్టీ ఏయే వ్యక్తుల ద్వారా ఎంత విరాళాలను సేకరిస్తుందో తెలుసు కోవడం ప్రజల ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎన్నికల్లో సమీపిస్తున్న కొద్ది దాతలు వివరాలు తెలియకుండా ఉండాలనే ఉదేశ్యంతో ప్రభుత్వమే ఎస్బీఐ ఒత్తిడీ తెచ్చి వివరాలను వెల్లడించకుండా చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల లోపు ఎలక్టోరల్ బాండ్ల దాతల వివరాలు బహిర్గతపరిస్తే బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వమే ఎస్బీఐపై ఒత్తిడీ తెచ్చి వివరాలు వెల్లడించకుండాచేస్తుందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. ఎన్నికల బండ్ల వివరాలు బహిర్గత పర్చాలని, లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం ఎస్బీఐ మేనేజర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ నాయకులు బాలకృష్ణ, రఘు, మజ్జిగ ఆంజనేయులు, గజేంద్ర, విష్ణు ఎల్లన్న, రాజు , నాయకులు మసపోవు వెంకటేశ్వర్లు. పి సుంకన్న నాగన్న మద్దిలేటి సూరిబాబు రాముడు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు..వెలుగుతున్న వీధి లైట్లు!

- రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతున్న వీధిలైట్లు
- ఏడాదికి చెల్లిస్తున్న కరెంట్ బిల్లు రూ. లక్షా44 వేలు
- పాలకులు పట్టించుకోని వైనం

నవతెలంగాణ-కొందుర్గు

రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పరిధిలోని ఉత్తరస్పల్లీ గ్రామంలో నిరంతరం వీధి లైట్లు వెలుగుతూనే ఉంటాయి. గత ప్రభుత్వ హయంలో నుంచి, నేటి వరకు నిత్యం వెలుగుతూనే ఉన్న వీధి దీపాలు గ్రామంలోకి వెల్కమ్ పలుకుతున్నట్టు దర్శనం ఇస్తాయి. రాత్రి వేసిన లైట్లు పొద్దున బంద్ చేస్తాం. మన ఇండ్లలో అలాంటిది ఉత్తరస్పల్లీ గ్రామంలో మాత్రం రొటీన్‌కీ భిన్నంగా జరుగుతోంది. ఐదేండ్ల నుంచి వేసిన లైట్లు బంద్ చేసే నాథుడే లేదు. కరెంటు బిల్లు ఎంతోస్తే అంతా కట్టడమే ఆ గ్రామపంచాయతీకీ తెలిసిన విద్య. బిల్లుతో పనేంటి కట్టేస్తున్నాం కదా, కరెంట్ బంద్ చేస్తే ఎందుకు బంద్ చేస్తున్నారనీ, బంద్ చేయక పోతే మీకెందుకు అన్న రీతిలో కొనసాగుతుంది. ఆ ఊరి గ్రామ పంచాయతీ వ్యవహారం. ఐదేండ్ల నంచి నేటి వరకూ కరెంట్ బిల్లు ఎంత వచ్చిదోనని, అసలు గ్రామ పంచాయతీ నిధులన్నీ కరెంటు



బిల్లులే కట్టారా అన్న సందేహం వస్తుంది. కాస్తా ఆలోచిస్తే, కరెంట్ బిల్‌కే నిధులన్నీ ఉపయోగిస్తే గ్రామభివృద్ధి పనులు ఏ విధంగా చేయొచ్చు. కరెంట్ ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు పెట్టుకుంటే పోయేదానికి, చిన్న ఆలోచన లేక తడిసి మోపేడు అముతుంది కరెంట్ బిల్లు.ఈ బిల్లు ఎంతోస్తే మాకేంటి మా ఇంట్లో నుంచీ కట్టడం లేదు కదా అనే రీతీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై గ్రామస్తులకు, అధికారులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గ్రామపంచాయతీ మాత్రం ఇన్నాళ్లు మొద్దు నిద్రవస్థలో కొనసాగిందని పలువురు విమర్శిస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసింది. ప్రత్యేక అధికారుల పాలనా సాగుతుంది ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలోనైనా మార్పు వస్తే, ఈ ఊరి తీరు మారుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

గతంలో మాజీ సర్పంచ్‌కు తెలిపాం : గ్రామపంచాయతీ సెక్రెటరీ వివరణ

ఉత్తరాస్పల్లి గ్రామంలో నిరంతరం రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతున్న వీధి దీపాల గురించి వాటి నిర్వహణ, కరెంట్ బిల్లు ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు విషయపై సంప్రదించారు. ఐదేండ్ల నుంచి ఉత్తరాస్పల్లి గ్రామాంల్లో రాత్రి పగలు వీధి దీపాలు వెలుగుతునే ఉన్నాయి. గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జాహురాభికీ గతంలో చెప్పాం. ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు పెట్టించాలనీ తెలిపితే, ఆయన పట్టించుకోలేదు. కరెంట్ బిల్ మాత్రం ప్రతి నెలా సుమారుగా రూ.10 వేల నుంచి, రూ.12 వేల బిల్లు వస్తే, ప్రతి నెలా కడుతుంటిమి. ఏడాదికి రూ.లక్షా44 వేలు కరెంట్ బిల్లు చెల్లిస్తున్నాం. ఐదేండ్ల నుంచి దాదాపు రూ.7లక్షల 20 వేలు కరెంట్ బిల్లులే చెల్లించేవారని గ్రామ సెక్రటరి వివరించారు.

నిర్లక్ష్యం ఖరీదు ఐదేండ్లకు రూ.ఏడు లక్షల 20 వేలు

గ్రామస్తుల నుంచి పన్నుల రూపంలో వసూళ్లు చేసిన డబ్బులన్నీ బుడిదలో పోసిన పన్నీరుగా అయ్యింది. గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వసూలు చేసిన డబ్బులు వృథా చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉత్తరాస్పల్లి గ్రామ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ అఖండ విజయం తధ్యం



నవతెలంగాణ-చేవెళ్ల

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం తథ్యమని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. సోమవారం చేవెళ్లలోని కేసీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్‌లు హాజరై, మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు దేశ వ్యాప్తంగా పదేండ్ల పాలనలో బీజేపీ దోపిడీ పాలనతో విసిగి పోయారనీ, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌నే, చేవెళ్లతో పాటు దేశ వ్యాప్తంగా భారీ అధిక్యతతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తప్పుడు వాగ్దానాలతో , ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లుకు దోచిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితిలో రాష్ట్రంలో బీఆర్ఎస్, దేశంలో బీజేపీ ఉన్నాయన్నారు. అదే క్రమంలో గడచిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీల నేరవేర్చేందుకు కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ విష యానికి వస్తే దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు. ఆ పార్టీ మతం పేరుతో ఓట్లు అడుక్కునే స్థాయికి దిగ జారడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శానముని చెన్నయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, రూ. 3వేలు, మాజీ సర్పంచ్ జంగారెడ్డిపల్లి వరలక్ష్మి రాజేందర్‌రెడ్డి రూ.2 వేలు ఆర్థిక సహాయం, సప్పిడి రమేష్, కాంగ్రెస్ అధ్యక్షులు యాదయ్య, చంద్రారెడ్డి, అనంతరెడ్డి, నీలం నరసింహ, ఎన్ని ఎడ్ల మాధవరెడ్డి, శ్రీనివాసులు, యాదిరెడ్డి ద్వారా కుటుంబానికి అందజేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గోలి

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు ప్రమోద్ కూతురు తన్విశ్రీ (2) ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై మృతిచెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రూపం వెంకట్ రెడ్డి, బన్నె శేఖర్, సుమన్ నాయక్, ప్రశాంత్, తిర్మలేష్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు భవాని రాములు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తన వంతు తక్షణ సహాయంగా వారికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ వార్డు సభ్యులు మల్లయ్య, నాయకులు వెంకటేష్, భిక్షపతి, నరసింహ, కాలే వెంకటేష్, మహేష్, బాలరాజు, రాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వంశీ చందర్‌రెడ్డి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

కాంగ్రెస్ ఫరూఖ్‌నగర్ మండలాధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డిడెస్క్

లోక్‌సభ ఎన్నికల్లో చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపునకు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కాంగ్రెస్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశాన్ని షాద్ నగర్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని తెలిపారు. బూతు స్థాయి నుంచి ఓటర్లను చైతన్య పర్చాల్సిన అవసరం ప్రతి పోలింగ్ ఏజెంట్లపై ఉందని వివరించారు.

'భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం'

నవతెలంగాణ-శంకర్‌పల్లి

2047 సంవత్సరం వరకు భారతదేశం ప్రపంచంలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శంకర్‌పల్లిలోని డీఎంఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం సంకేపల్లి మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, బీఆర్ఎస్ శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్, మోకిలా సొసైటీ సభ్యులు వెంకటేష్ తదితరులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరగా, వారికి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాలకు పైగా గెలుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్, కౌన్సిల్ నెంబర్ ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాములుగౌడ్, మున్సిపల్ అధ్య క్షులు టీర్ల సురేష్, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, నందు, జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, కిసాన్ మోర్చా ప్రధాన జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా దళిత నాయకులు జ్ఞానేశ్వర్, విఠోబా తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాలకు అండగా 'ప్రజా పాలన'

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

నవతెలంగాణ-ఆమనగల్



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ప్రజా పాలన కొనసాగుతుందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్ని కల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలని వేడుకుంటూ సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా రేవంతన్న దండుగా ప్రజాపాలన అండగా నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కార్యాచరణ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. అందులో భాగంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని అధిష్టానం ఎవరికి కేటాయించినా వారి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ఆయన స్థానిక నాయకులతో కలిసి కడ్తాల్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్, సీనియర్ నాయకులు మల్లెపల్లి జగన్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఎంపీపీలు కమ్లి మోత్య నాయక్, అనిత విజయ్, మాజీ సర్పంచ్లు శంకర్, శేఖర్ గౌడ్, మహేందర్ రెడ్డి, విఠలయ్య గౌడ్, జిల్లా నాయకులు జవహర్ లాల్ నాయక్, కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, తెల్గమల్ల జగన్, దోకూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కో-ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, నాయకులు ఖాదర్, లక్ష్మయ్య, మల్లేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, రాంచందర్ నాయక్, రామకృష్ణ, మల్లయ్య, యాదయ్య, శ్రీను, రాజేష్, రమేష్, రంగా, మహేష్, నరేష్, శ్రీశైలం, సేవ్యా వినోద్, తులసి రామ్, ఇమ్రాన్ బాబా, లక్ష్మణ్, రవి, మహేందర్, వస్పుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

